క్లుప్తంగా

దేవాలయ కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలో శుక్ర వారం శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా వేనుముల జగన్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా వరికుప్పల శ్రీను, డైరక్టర్లుగా చిలకరాజు శ్రీను, కట్టెల మారయ్య, శ్రీరామోజు రామాచారి, సిలివేరు స్వామి, సికిలమెట్ల గణేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టెల బిక్షపతి, ఎంపీటీసీ ఈసం యాదయ్య, నలపరాజు రమేష్, వీరమళ్ల జంగయ్య, మల్లేష్, నలపరాజు నర్సింహ, బాలగోని చంద్రయ్య, లింగయ్య పాల్గొన్నారు.

గోపాల మిత్ర కమిటీ..

భువనగిరి : పట్టణంలో గోపాల మిత్ర జిల్లా నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడి గా పులేపాక రాములు, ఉపాధ్యక్షుడి గా కంకాల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా రేగు బాలరాజు, సహాయ కార్య దర్శిగా ఆలేటి బాలరాజు, కోశాధికారిగా బండి కోమురయ్య, ప్రచార కార్యదర్శిగా సతీష్, గౌరవ అధ్యక్షులుగా గోవింద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రామచంద్ర, శ్రీను, కుమారస్వామి, బాలనరసింహ, బండారి సురేష్ పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్యశిబిరం

చౌటుప్పల్ : మండలంలోని ధర్మోజిగూడెం గ్రామంలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్యశిబిరాన్ని గ్రామ సర్పంచ్ చిన్నం లావణ్యమల్లేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్, దివీస్ ప్రతినిధులు వెంకట రాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దంత వైద్యశిబిరం ..

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో నార్కట్‌పల్లి కామినేని దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఉప్పు ప్రకాష్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, ఉపసర్పంచ్ బత్తిని మహేష్, డాక్టర్లు నవ్య, నందిని, శ్రేయ, దివ్యవాణి, సూర్యప్రకాష్, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ వార్డు పరిధిలో అఖిల పక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు రత్నాపురం బలరాం, విజయ్‌కుమార్, కోటేష్, ప్రదీప్, నర్సింహ ఉన్నారు.

బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా బాల్‌రాజు

తుర్కపల్లి: మండలంలోని పల్లెపహాడ్ బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడిగా తుపాకి బాల్‌రాజును నియమిస్తూ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్ నాయక్, పీఏసీఏస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, కొమ్మిరిశెట్టి నర్సింహులు, కో ఆప్షన్ సభ్యుడు రహెమాద్‌షరీఫ్, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, శ్రీశైలం ఉన్నారు.

ఉపాధ్యాయ ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి

భువనగిరి : ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలను వెంటనే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో జరిగిన జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి యాదయ్య, ఉపాధ్యక్షుడు వనిత, అక్కినపల్లి వెంకటచారి, కోశాధికారి మల్లేశం, కార్యదర్శులు సైదులు, రాజగోపాల్, స్వామి, ముత్యాలు, సుదర్శన్‌రెడ్డి, రవికుమార్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలం కేటాయించాలి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ఆటోలు నిలుపుకునేందుకు పార్కింగ్ స్థలం కేటాయించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి ఆటో కార్మికుల సమావేశ నిర్వహించారు. అనంతరం ఆ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటేష్, రామకృష్ణ, హమీద్, ప్రధాన కార్యదర్శిగా ఆదిమూలం బాబు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత



దాతలను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలో పరిధిలోని బహదూర్‌పేటలో సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాల కమిటీకి శుక్రవారం సంఘ సంస్కర్త వట్టిపల్లి సిద్ధిమల్లయ్య, కోటగిరి శ్రీనివాస్ విరాళం అందజేశారు. కార్యక్రమంలో దశరథ, శ్రీనివాస్, చంద్రశేఖర్, వి జయ్ నరేష్, ప్రకాష్, సతీష్, రాజేష్ ఉన్నారు.

బీబీనగర్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో హజ్రత్ జిందెషా మదార్ వలి ఉర్సుకు శుక్రవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ రూ. 10వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్, సభ్యులు చోటు, మహమ్మద్ హాజీ, బాల్‌రాజుగౌడ్ పాల్గొన్నారు.

అధ్వానంగా ఆరోగ్య ఉప కేంద్రాలు

- పక్కా భవనాలు లేక అంగన్‌వాడీ, పంచాయతీ కార్యాలయాల్లో కొనసాగుతున్న సబ్‌సెంటర్లు
- అరకొర వసతుల మధ్య వైద్య సేవలు
- ఇబ్బందులు పడుతున్న రోగులు, గర్భిణులు, బాలింతలు



శిథిలావస్థకు చేరిన జలాల్‌పూర్ సబ్ సెంటర్ భవనం



లక్ష్మీతండాలో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న సబ్ సెంటర్

బొమ్మలరామారం : గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాలు అనారోగ్యంతో కొట్టు మిట్టాడుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాలేని రోగులు, గ్రామీణ గర్భిణులు, బాలింతల సౌకర్యార్థం ప్రభుత్వం గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేసింది. మండల పరిధిలో ఏడు ఆరోగ్య ఉపకేంద్రాలున్నాయి. మండల కేంద్రంతో పాటు మర్యాల, జలాల్‌పూర్, మైలారం, రాంలింగంపల్లి, లక్ష్మితండా, చీకటిమామిడి గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలు ఉండగా వాటిలో కొన్ని కేంద్రాలు అద్దె భవనాల్లో మరికొన్ని పంచాయతీ, అంగన్‌వాడీ కార్యాలయాల్లో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్నాయి. మర్యాల, జలాల్‌పూర్ గ్రామాల్లో గల సబ్ సెంటర్‌లకు నిర్మించిన భవనాలు సైతం శిథిలావస్థకు చేరాయి. చీకటిమామిడి గ్రామంలో పాత గ్రామ పంచాయతీ భవనంలో, మండల కేంద్రంలోని సబ్ సెంటర్‌తో పాటు రాంలింగంపల్లి, మైలారంలో నూతన పంచాయతీ భవనంలో ఆరోగ్య ఉప కేంద్రాలు కొనసాగుతున్నాయి. లక్ష్మీతండాలో భవన సదుపాయం లేక అంగన్‌వాడీ కేంద్రాన్ని ఉపయోగిస్తున్నారు. ఇటీవల మర్యాల సబ్ సెంటర్‌కు ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి నిధుల ద్వారా భవన నిర్మాణ పనులు ప్రారంభమైన ఇంకా పనులు పూర్తి కాలేదు.

అందని మెరుగైన వైద్యం

ఆరోగ్య ఉప కేంద్రాలకు పక్కా భవనాలు లేకపోవడంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదు. ఆరోగ్య ఉపకేంద్రాలు ఇరుకు గదుల్లో కొనసాగుతుండడంతో ప్రతి గురు, శనివారల్లో బాలింతకు,గర్భి ణులకు టీకాలు, ఇంజెక్షన్లు ఇవ్వడానికి ఇబ్బందులు తప్పడం లేదు. ఆరోగ్య సంబంధిత అంశాలను పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందితో చర్చించేందుకు అవకాశం ఉండడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లోని ఆరోగ్య ఉపకేంద్రాలకు పక్కా భవనాలు పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పక్కా భవనాలు నిర్మించాలి



ప్రతి సబ్ సెంటర్లకు పక్కా భవనాలు లేకపోవడంతో పంచాయతీ కార్యాలయాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో పూర్తిస్థాయిలో వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఆరోగ్య ఉపకేంద్రాలకు పక్కా భవనాలు మంజూరు చేయాలని కోరుతున్నాం.

– సుర్వీ వెంకటేష్ గౌడ్,మైలారం

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



ఆరోగ్య ఉప కేంద్రాలకు పక్కా భవనాలకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం.సబ్ సెంటర్‌లు గల గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు స్థల సేకరణ చేస్తే పక్కా భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉంది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం.

– శ్రావణ్ కుమార్, మండల వైద్యాధికారి

అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేయాలి



మాట్లాడుతున్న గోపి ఆంజనేయులు

యాదగిరిగుట్ట: బీఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జై భీమ్ సంఘం అధ్యక్షుడు గోపి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ అనుచరుడు హరిదాస్ జైభీమ్ జ్ఞానం వర్ధిల్లు నినాదం ప్రకటన దినోత్సవాన్ని మండలంలోని మల్లాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పల్లెకు అంబేద్కర్ ఆలోచన విధానాలు చేరేలా ప్రతి పౌరుడికి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఊరు, వాడలో నీలిరంగు జెండా ఆవిష్కరణ జరగాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు స్వామి, కృష్ణస్వామి, రాములు, సుధాకర్, చిన్న కరుణాకర్, రమేష్, సామెల్, కిరణ్, సందీప్, చింటు, రామస్వామి, కొత్త వెంకటయ్య పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సింగారంలో గ్రామంలో సింగారం యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, సర్పంచ్ జామ యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ జామ యాదయ్య, ఎంపీటీసీ సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, ఉప్పలయ్య, మల్లేశం గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, పల్సం రాజు, శ్రీను,. అంబటి కిరణ్, సురేందర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోలీస్ పికెట్

భువనగిరి : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం పోలీస్ పికెట్ కొనసాగింది. గ్రామానికి చెందిన యువకుడు యాకేష్ ఇద్దరు బాలికలను తన ఇంట్లో బందించి భయభ్రాంతులకు గురి చేసిన సంఘటనలో నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు.

నిరుపేద విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలి

భువనగిరిటౌన్ : నిరుపేద విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్లకొండ ఉపేంద్రచారి అన్నారు. శుక్రవారం ఆ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుందారపు కృష్ణాచారి, వెంకటాచారి, రవీందర్, నర్సింహాచారి, వెంకట చారి, భిక్షపతి, గురువయ్య, రవీంద్ర పాల్గొన్నారు.

వర్చువల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న బాలయ్య

బీబీనగర్ : ఈనెల 7న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో జరిగే బూత్ స్థాయి నాయకుల వర్చువల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీజేపీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిక్క కృష్ణ, పాట్నోళ్ల శ్యామ్‌గౌడ్, జంగారెడ్డి, లింగస్వామి, నర్సింగ్‌రావు, సత్తయ్య, వెంకటేష్, నవీన్, గోపాల్, పరంకుశం, శ్రీధర్, పృధ్వీ, భాస్కర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించనున్న బీజేపీ బూత్ కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని అసెంబ్లీ పాలక్ ఎం. బాలయ్య అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బీజేపీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎన్నం శివకుమార్, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య, చింతల రామకృష్ణ, చిక్క కృష్ణ, మేకల చొక్కారెడ్డి, కృష్ణారెడ్డి, యాదగిరి, బస్వలింగం, సుశీల, లక్ష్మయ్య, రమేశ్, సాహేశ్, బస్వయ్య, సిర్పంగి కృష్ణ, సత్యనారాయణ, ఏలే శ్రీనివాస్, నర్సింగ్‌రావు, లింగస్వామి, వెంకటేశ్, శ్రీనివాస్ ఉపేందర్, పాండు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



అంగన్‌వాడీ టీచర్లకు బీరువాలను బహూకరిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు బీరువాలు, జైకేసారంలోని జెడ్పీ హైస్కూల్‌లో పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు కాసుల వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొసనం రాంరెడ్డి, గోశిక కరుణాకర్, మొగుదాల రమేష్, నాంపల్లి రమేష్, పోలోజు శ్రీనివాస్‌చారి, దాచేపల్లి రాజు, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, వనం రాజు, వేముల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు బాగుచేయాలి



సీసీరోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

రామన్నపేట : మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణంతో ధ్వంసమైన సీసీ రోడ్లను బాగు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మిర్యాల మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం మిషన్‌భగీరథ పైప్‌లైన్ నిర్మాణంతో దెబ్బతిన్న కాలనీ రోడ్లను పరిశీలించి నిరసన తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటకూరి అంజయ్య, మోటె మహేష్, బాసాని రాజు, మోటె క్రాంతి, గాదె హరిక్రిష్ణ, చిత్రకంటి భద్రీనాథ్, గాదె నరేష్, ఎండీ రహీం, ఎమ్మె అంజమ్మ, నర్సమ్మ, అనిత, స్వరూప, ప్రభావతి, రామనర్సమ్మ, ఐలమ్మ, పద్మ, లక్ష్మమ్మ, బర్ల పద్మ, సోని, ప్రదీప్, ఉమేష్, విజయ్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మోటకొండూర్ : రైతు బంధు నగదును రైతుల ఖాతాల్లో జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయం ఎదుట స్థానిక నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో భూమండ్ల అయిలయ్య, లింగం, యాదిరెడ్డి, నర్సింగ్‌యాదవ్, పన్నాల ప్రతాప్‌రెడ్డి, అంజిరెడ్డి, బంగార్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ మహాసభను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ఈ నెల 11న కర్నాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో దుబ్బ రామకృష్ణ, ఇటికాల దేవేందర్, హరీష్, బోయ రామచందర్, ఊదరి నరేష్, ఎర్ర శంకర్, బొడ్డు శ్రవణ్‌కుమార్, ఊదరి శ్యాసుందర్, ఆరుట్ల లింగస్వామి, బోయ శ్రావణ్‌కుమార్, భీమనపల్లి శివ, ఆనంద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మాదండి రమేష్‌కుమార్‌కు సన్మానం

భువనగిరి : రాష్ట్ర హైకోర్టు డెజిగ్నేటెడ్ అడ్వకేట్‌గా నియమితులైన బ్రహ్మదండి రమేష్ కుమార్‌ను శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశవరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్లీడరు నాగారం అంజయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోరుపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు దామోదర్‌రెడ్డి, రాంరెడ్డి, లింగారెడ్డి,జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీధర్, వెంకటేశ్వర్లు, శోభన్‌బాబు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ పంట సాగుపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న మమత

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం రైతు వేదికలో ఆయిల్‌పామ్ పంట సాగుపై శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడులు సాధించ వచ్చని, ప్రత్యామ్నాయ పంటలతో అదనపు ఆదాయం పొంద వచ్చని ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ మమత వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జినుకల సైదులు, రైతు బంధు గ్రామ కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, ఉప సర్పంచ్ మాదాని జోజప్ప పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహేందర్

ఆలేరురూరల్ : తెలంగాణ రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా బైరి మహేందర్ నియమితులయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్న నారాయణగౌడ్ నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు బబ్బూరి భిక్షపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణగాని శంకర్, జిల్లా అధ్యక్షుడు కదిరం మహేష్, శ్రీనివాస్, పుట్ట ఆంజనేయులు, సత్తయ్య, బాలరాజు, సాయి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని వినతులు



భువనగిరి : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్కీం వర్కర్లు



యాదగిరిగుట్ట : వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు, సీఐటీయూ నాయకులు

భువనగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దాసరి పాండు డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కార్మిక చట్టాలను అమలు చేసి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. అనంతరం తహసీల్దార్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాయ కృష్ణ, రామకుమారి, నాగమణి, చంద్రకళ, కళ్యాణి, శ్యామల, పద్మబాయి, లలిత, సరోజ, కళమ్మ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మమతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీం వర్కర్లకు ఈఎస్‌ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలను చెల్లించాలని డిమాండ్‌చేశారు. స్కీం వర్కర్లను చట్టపరిధిలోకి తీసుకోకుండా వారి సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయని ఆరోపించారు. వెంటనే స్కీం వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి, అంజమ్మ, వెంకటమ్మ, అమృత, నాలమ్మ, మంజుల, సంతోష తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: స్కీమ్ వర్కర్ల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ కల్పనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ తూటి వెంకటేశం, పల్లెపాటి శ్యామల, పత్తిపాటి పారిజాత పాల్గొన్నారు.

బీబీనగర్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీమ్‌లను ప్రైవేటీకరణ చేయొద్దని బడ్జెట్‌లో నిధులు పెంచి స్కీంలను మరింత బలోపేతం చేయాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ అశోక్‌రెడ్డికి సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడి శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, రమేష్, వెంకటేష్, బాలయ్య, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీం వర్కర్లలను ప్రయివేటీకరణ చేయొద్దని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ గణేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రాదారపు మల్లేష్, సింగరపు వెంకటేష్, మెరుగు వెంకటేశం, చేగురి నగేష్, మురళి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దారు పద్మ సుందరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పద్మ, సువర్ణ, కవిత, సౌమ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేషం డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యలపై శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మ, సీఐటీయూ మండల కన్వీనర్ సుబ్బూరు సత్యనారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీంలను ప్రైవేటీకరణ చేయొద్దని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, పద్మ, రజిత, భారతి, కృష్ణలీల, వాణి తదితరులు పాల్గొన్నారు.

న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ



బొమ్మలరామారం : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

యాదగిరిగుట్ట: పట్టణంలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీపీ చీర శ్రీశైలం శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జాలిగామ రామ్మోహన్‌రావు, మండల అధ్యక్షుడు మంగు భాస్కర్, ప్రధాన కార్యదర్శి పాండురంగం, నాయకులు ఉదయ్, అలీ షరీఫ్, సత్యనారాయణరెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కూరాకుల రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మడల ప్రధాన కార్యదర్శి చిల్లర సోమేశ్వర్, రహిమున్నీసా, యాదగిరి, ఉపాధ్యాయులు శివాజీ, పరుశురాములు వెంకటయ్య, రమేష్ , రాములు, సైదులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : సమాచార హక్కు చట్టం ప్రచార సమితి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను హైదరాబాద్‌లో సమాచార శాఖ కమీషనర్ శంకర్‌నాయక్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఏర్పుల శ్రీనివాస్, ప్రగతి, వీరాస్వామి, యాదగిరి, వినోద, లత, కార్యదర్శి శ్రీనివాస్, బంగారం, నర్సింహ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం తపస్ ఆధ్వర్యంలో రూపొందించి క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బంధారపు నర్సింహ, హెడ్మాస్టర్ ఉపేంద్ర, కృష్ణమూర్తి, నాగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామానికి రాసాల మల్లేశంకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.36వేల చెక్కును శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, మస్తాన్ బాబు, బాలరాజు, శ్రీధర్, సాయి ఉన్నారు.

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన అనంతుల లక్ష్మయ్య, జెటంగి మల్లేష్, పిట్టల సక్కుబాయికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్‌బాబు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దుంపల శ్రీనివాస్, ఉప సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనంతుల శేఖర్, పీఏసీఎస్ డైరెక్టర్ సింగారం ఉప్పలయ్య, లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, చంద్రయ్య, భిక్షపతి, నాగరాజు, గణేష్, సురేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

భువనగిరిటౌన్ : ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అభిలాష్ అన్నారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దున్నపోతుకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. సందర్భంగామాట్లాడుతూ ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏడు మార్కులు కలపాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయిప్రకాశ్, రాకేష్, యశ్వంత్, సాయి, ఈశ్వర్, సందీప్ ఉన్నారు.

ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు కృషి

రామన్నపేట : మండలంలోని ఎన్నారం గ్రామంలో ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి కుమార్ అన్నారు. శుక్రవారం గ్రామంలో జరిగిన ఏకలవ్య సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రాంపల్లి నరసింహ, బండమీది రమేష్, పాపయ్య, రాగపురం, పోచయ్య, మల్లేష్, సుధాకర్, లింగాల సత్తయ్య పాల్గొన్నారు.

ప్రజలపై భారం మోపుతున్న ప్రభుత్వాలు

మోత్కూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ పేరుతో ప్రజలపై పెనుభారం మోపుతూ మోసపూరిత పాలన సాగిస్తున్నాయని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం దత్తప్పగూడెంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మామిడి పద్మ, నాయకులు దడిపెల్లి ప్రభాకర్, కొంపెల్లి గంగయ్య, మల్లయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 8న టీయూడబ్ల్యూజే–హెచ్143 ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎలి మినేటి నగేష్, రేగోటి పాండురంగం, పెండెం సత్యపాల్, లోడి భాస్కర్, చెరుకు మల్లేశం గౌడ్, గడ్డం నాగరాజు, గుర్రం మల్లేశం, నాగరాజు, దండు ప్రసన్న, మల్లం నవీన్, మేడి శ్రీను పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన బాకి ఆనందరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే గొంగిడి సునీత శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ , వైస్ ఎంపీపీ లావణ్యవెంకటేష్, కిష్టయ్య, వెంకటపాపిరెడ్డి, అయిలి కృష్ణ, శ్రీదర్, చంద్రయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్లు యామిని శృతి, స్వర్ణలత అన్నారు. శుక్రవారం మండలంలోని బొల్లేపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆస్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక సిబ్బంది విజయ, నవీన్‌కుమార్, అరుణబాయి, సురేష్ కుమార్ జేవీఎస్‌రెడ్డి, సాయి ప్రసన్న, సాయి కిరణ్ పాల్గొన్నారు.